## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189




TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | గురువారం 30 మే 2024 | పేజీలు : 4 వేల : రూ.2


# నిర్లక్ష్యానికి భారీ మూల్యం...

- దేశంలో పెరుగుతున్న అగ్ని ప్రమాదాలు
- యావత్ దేశాన్ని కలచివేసిన గంటల వ్యవధిలో జరిగిన ఘటనలు
- ప్రాణం పోయాల్సిన ఆసుపత్రులే బలిగొనడం అత్యంత విషాదకరం
- ఘటనలను సుమోటాగా తీసుకొని రాష్ట్రప్రభుత్వాపై తీవ్రస్థాయిలో మండిపడుతున్న న్యాయస్థానం
- రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద మాకు నమ్మకం పోయింది : న్యాయస్థానం
- ప్రజల అప్రమత్తత కూడా అవసరం



డెస్క్ : ప్రాణం పోయాల్సిన ఆసుపత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. పుట్టే బిడ్డ కోసం కలలు కనని, పుట్టిన బిడ్డ ఎదుగుదలను చూడాలని తపన పడని తల్లిదండ్రులు ఎక్కడా కనిపించరు. వారికి చిన్న ముల్లు గుచ్చుకుంటేనే తల్లడిల్లిపోతాం. అలాంటిది బూడిదకుప్పలా మారారంటే ఆ తల్లుల, తండ్రుల, కుటుంబాల శోకాన్ని తీర్చగలిగే వారెవరు? అభివృద్ధి నమూనాగా ఊదరగొడుతున్న గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిదిమంది చిన్నారులుసహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్‌ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం ఘోరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆసుపత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. గంటల వ్యవధిలో జరిగిన ఈ రెండు ఘటనలు యావత్ దేశాన్ని కలచివేశాయి. రాజ్‌కోట్‌లోని టిఆర్‌పి గేమింగ్ జోన్‌లోని మొదటి ఫ్లోర్ పైకప్పునకు వెల్డింగ్ పనులు చేస్తుండగా.. ఆ నిప్పురవ్వలు పెట్రోలు డబ్బాలు లేదా ప్లాస్టిక్ లాంటి వస్తువులపై పడి మంటలు చెలరేగినట్లు సిసి టివి కెమెరాల్లో రికార్డయిన వీడియో ద్వారా తెలుస్తోంది. ఈ ఘటనపై సుమోటాగా విచారించిన గుజరాత్ హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడింది. తగిన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదంటూ రాష్ట్రప్రభుత్వ న్యాయవాది చెప్పడంపై ఆగ్రహించింది. 'మీ పరిధిలో అంత నిర్మాణం వెలిస్తే మీరు కళ్లు మూసుకుని ఉన్నారా? నిద్రపోతున్నారా? గత మూడున్నరేళ్లుగా అక్కడ గేమింగ్ జోన్ నడుస్తుంటే ఆ విషయం మీకు తెలియదా? అగ్నిమాపక అనుమతుల కోసం వారు దరఖాస్తు చేసుకున్నారా? అక్కడికి వెళ్లే వారికి ఇచ్చే టికెట్లపై వినోదం పన్ను (మున్సిపాల్టీకి చెల్లించే పన్ను) వసూలు చేస్తారు. అదైనా మీకు తెలుసా?' అని ప్రశ్నలు కురిపించింది. బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలంటూ మరో న్యాయవాది చేసిన వాదనను కొట్టిపారేస్తూ 'ఎవరు కఠిన చర్యలు చేపడతారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద మాకు నమ్మకం పోయింది. నాలుగేళ్ల క్రితం మేం ఆదేశాలు జారీ చేశాం. వాటి అమలుకు రాష్ట్రప్రభుత్వం హామీ ఇచ్చింది. తాజా ఘటనతో కలిపి ఆరు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ప్రాణాలు పోయిన తరువాతే అధికారులు రంగంలోకి దిగుతున్నారు. దీనినిబట్టి ప్రాణాలు పోవాలని కోరుకుంటున్నట్టున్నారు?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీలోని వివేక్ విహార్‌లో ఉన్న బేబీకేర్ న్యూ బార్న్ ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్ పేలడం నవజాత శిశువుల మరణానికి కారణమని చెబుతున్నారు. 3లో

## రాష్ట్రంలో పాఠశాలలు లేని గ్రామాలు 265

- పిల్లలు లేరనే కారణంతో మూతపడ్డ పాఠశాలలే ఎక్కువ
- మూతపడ్డ స్కూళ్లను తిరిగి ప్రారంభించేందుకు అధికారుల కసరత్తు
- ప్రతీ గ్రామ పంచాయతీలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాల ఉండాలి : సీఎం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో 265 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు లేవని విద్యాశాఖ అధికారుల లెక్కల ద్వారా తేలింది. పిల్లలు లేరనే కారణంతో గత ప్రభుత్వ హయాంలో మూతపడ్డ పాఠశాలలే ఇందులో ఎక్కువగా ఉన్నాయి. వీటిలో మెజార్టీ స్కూళ్లను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో నూతన పాఠశాలలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ప్రతీ గ్రామ పంచాయతీలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న సీఎం నిర్ణయం మేరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది మేరకు అధికారులు రాష్ట్రంలో మూతపడ్డ పాఠశాలల వివరాలు సేకరించడంతో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగానే డిసెంబరులో విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా నూతన పాఠశాలల ఏర్పాటుపై వివరాలు సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం విధితమే. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువు కోసం ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో గత నాలుగు నెలలుగా విద్యాశాఖ అధికారులు మూసివేసిన పాఠశాలల పునరుద్ధరణకు కసరత్తులు చేస్తున్నారు.రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా, 265 గ్రామపంచాయతీల్లో పాఠశాలలు లేవని తేలింది. వీటిలో 206 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు అవసరమని అధికారులు గుర్తించారు. మరో 62 గ్రామాల్లో పిల్లలు లేకపోవడంతో స్కూళ్ల ఏర్పాటు అవసరం లేదని సర్కారుకు నివేదిక అందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పిల్లలు లేరనే కారణంతో పాఠశాలలను మూసివేస్తే.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేందుకు మొగ్గుచూపడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 3లో

## మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతులుమేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతులు...



మహదేవపూర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ఫైల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

## మళ్లీ పెరిగిన ఎండలు...




కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలుకాస్త భానుడి భగభగల నుంచి తప్పించుకున్నారు. కానీ, గత రెండు మూడు రోజులుగా మళ్లీ ఎండలు పెరిగిపోయాయి.ఇంటి నుంచి బటటకు వచ్చే పరిస్థితి కనిపిచండం లేదు. ఎక్కడ చూసినా పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ అధికారులు కూడా ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అవసరం, అత్యవసరం అయితేనే బయటకు రావాలంటూ చెప్తున్నారు. ఇలాంటి సమయంలో తెలంగాణలో కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. అక్కడ ఎండలు మరింత పెరగనున్నాయి అంటున్నారు. వాతావరణం గత రెడు వారాలు చల్లగానే అనిపించింది. అక్కడక్కడ చెదురు మొదురు వానలతో అంతా ప్రశాంతంగా ఉన్నారు. కానీ, మళ్లీ ఇది ఎండాకాలం అనే విషయం తెలుస్తోంది. పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుంటోంది. అయితే మే 30న తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే పగటిపూట ఉష్ణోగ్రతలు ఏకంగా 41 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉంది. ఈ ఉష్ణగ్రోతలు ఏ ఒక్క జిల్లాకో కాదు.. దాదాపుగా రాష్ట్రం మొత్తం ఇలాగే ఉండే పరిస్థితి ఉంటుందని హైదరాబాద్ వాతవారణ శాఖ అధికారులు హెచ్చరించారు.మే 31, జూన్ 1వ తారీఖుల్లో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జగిత్యాల, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరంభీమ్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లె, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్ జిల్లాలకు అధికారులు వచ్చే మూడ్రోజులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అంటే ఆ జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల నుంచి 48 డిగ్రీల వరకు నమోదు అయ్యే అవకాశం ఉంది.అందుకే అవసరం అయితేనే బయటకు రావాలి అంటూ హెచ్చరిస్తున్నారు.ముసలి వాళ్లు, గర్భిణీలు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అంటూ హెచ్చరిస్తున్నారు. తగినంత మోతాదులో నీళ్లు తాగడం, చల్లటి ప్రదేశాల్లోనే ఉండటం, బయటకు వెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం చేయాలని సూచిస్తున్నారు.అక్కడ కూడా పగటిపూట ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అవుతున్నాయి. జూన్ రెండో వారం నుంచి తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## నేటితో ముగుస్తున్న దోస్త్ దరఖాస్తు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దోస్త్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇప్పటికే ప్రారంభమైంది. మొత్తం మూడు విడతల్లో డిగ్రీ ప్రవేశాలు జరగనున్నాయి. వేల మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. మరోవైపు విద్యార్థుల సౌకర్యార్థం శాతవాహన యూనివర్సిటీ పలు కాలేజీల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసింది. డిగ్రీ అనంతరం తక్షణం ఉపాధి పొందవచ్చనే నమ్మకంతో అధిక మంది విద్యార్థులు బీకామ్, బీఎస్సీ వంటి పలు కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ యూనివర్సిటీ పరిధిలో 16 ప్రభుత్వ, 86 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉండగా.. వీటిల్లో అన్ని గ్రూపుల్లో కలిపి మొత్తం 25 వేల పైచిలుకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో వివిధ కాలేజీల్లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాల్లో నేరుగా కలిసిగానీ లేదంటే ఫోన్ చేసిగానీ సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. సహాయక కేంద్రాల్లో సిబ్బంది విద్యార్థులకు అవసరమైన సమాచారం అందిచడమేకాకుండా వారి సందేహాలను కూడా నివృతి చేస్తారు. శాతవాహన యూనివర్సిటీ హెల్ప్ లైన్ నంబర్ 90304 02257, ఎస్సారార్ కాలేజీ 94906 83621 నంబర్లకు ఫోన్ చేసి విద్యార్థులు తమ సందేహాలు నివృతి చేసుకోవచ్చని దోస్త్ కోఆర్డినేటర్లు ఈ

## విత్తన దుకాణాలపై వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు..



**వేములవాడ, మే 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్ పోత్తూరు గ్రామంలో విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి పత్తి మరియు ఇతర పంటల విత్తనాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదే విధంగా పత్తి విత్తనాలు అన్ని రకాల కంపెనీల నుంచి బోల్ గాడ్ 2 టెక్నాలజీ లోనే ఉత్పత్తి చేయబడుతాయి కాబట్టి రైతులు గమనించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే రైతులు రెండు, మూడు రకాలైన హైబ్రిడ్ పత్తి రకాలను సాగు చేసుకోవాలని సూచించడమైనది. దిగుబడి అనేది వాతావరణ అనుకూలత మరియు నేల స్వభావాన్ని బట్టి ఉంటుంది. అన్ని రకాల బిజి 2 విత్తనాలు కాయ తొలుచు పురుగులను తట్టుకుంటాయి కాబట్టి ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకొని పత్తి విత్తనాలు కొనుగోలు చేయవలసిందిగా సూచించారు. అదేవిధంగా ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు మరియు నాణ్యతలేని పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలియచేయడం జరిగింది. ఈ తనిఖీ లో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది.

## పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**వేములవాడ, మే 29 (మన వార్త ప్రతినిధి ):**
వేములవాడ పట్టణ పరిధిలోని కొనాయపల్లి లో లక్కామారు మున్నూరు కాపు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు పడి రైతులు,ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

## సీసీ రోడ్డును పరిశీలిస్తున్న వార్డ్ కౌన్సిలర్...



**భద్రాద్రి కొత్తగూడెం మే 28 (మన వార్త ప్రతినిధి పాలుగున)**
కొత్తగూడెం నియోజకవర్గం లో గొల్లగూడెం 16 అవార్డు నుండి ఎదురుగడ్డ కి వెళ్లాలంటే రోడ్డు సమస్యతో ప్రజలు ఇబ్బందులని చూసి వార్డ్ కౌన్సిలర్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది వెంటన నిధులు సాంక్షన్ చేయడంతో పనులు ఎలా జరుగుతున్నాయని ఈరోజు సిపిఐ కౌన్సిలర్లు మొత్తం కూడా బృందంగా ఏర్పడి ఈరోజు పనులు ఎలా జరుగుతున్నాయని పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రమేష్,మాచర్ల శ్రీనివాస్ చారి. విజయ్, దుర్గ యూసఫ్,ఈశ్వర్, మేదర బస్తి సిపిఐ అజయ్ అక్బర్ సత్తి మరియు వెంకట్ సిపిఐ నాయకుడు మాచర్ల శీను మాట్లాడుతూ గతంలో ఈ రోడ్డు నుంచి నడవాలంటే చాలా కష్టంగా ఉండేదని అడిగిన వెంటనే సాంక్షన్ చేయించినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

## మత పిచ్చి నాయకులారా తలతిక్క ప్రఖటనలు మాను కోండి...

**మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ మే 30 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
విముక్త చిరుతల కచ్చి పార్టీ (విసికె) తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పాటల రచయిత, వాగ్గేయకారుడు మచ్చ దేవేందర్ ను పాటలు పాడవద్దు,రచనలు చేయ్యవద్దు అంటు బూతులు తిడుతూ ఈ ఫాసిస్టులు, మనువాదులు దాడి చేస్తామని, నీ సంగతి చూస్తామని బెదిరిస్తున్నారు. ఆయన మీద జరుగుతున్న ఈ మానసిక హింసను, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి (ఓపిసిఎల్ సి) %డ% తెలంగాణ అంబే ద్కర్ యువజన సంఘ%శీ%, (టీజీఏవైఎస్) జజ్జనక కళా మండలి,(జేజేకేఎం) గద్దర్ అభిమానుల సంఘ%శీ%,(జిడిఎఎస్) లు తీవ్రంగా ఖండిస్తున్నవి. మచ్చ దేవేందర్ పై ఈగ వాలిన దళిత, యస్సీ, యష్టి, బిసి, ఓబిసి, మైనార్టీ, విద్యర్తి ,యువజన సంఘాలు చూస్తు ఉరుకోవని హేచ్చరిస్తు న్నా%శీ%.దేశ వ్యాప్తంగా మనువా దులు చేసే దాడులను అంబేద్కర్ వాదులు, ప్రజాస్వా మికవా దులు, ప్రగతిశీల వాదులు ఈ దాడిని ఖండించాలని కోరుతు న్నా%శీ%. మచ్చ దేవేందర్ కు మద్ద తుగా నిలవాలని కోరుతున్నాము.

## ఆగ్రోస్ రైతు సేవా సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ నియామకం..



**కరీంనగర్, మే 29( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా కేంద్రంలో ని పట్టణంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులు సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఆగ్రోస్ రైతు సేవ కేంద్ర సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సంఘం అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన బుర్ర మల్లికార్జున్, జిల్లా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన శనిగరం కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆగ్రోస్ సేవా కేంద్రం నుండి రైతులకు తక్కువ ధరకే విత్తనాలను సరఫరా చేయడం ద్వారా రైతులకు తక్కువ ధరకు కొన్న విత్తనాలను పంటగా వేయడం ద్వారా అధిక దిగుబడిని పొందుతారని, అలాగే నకిలీ విత్తనాల కల్తీ ని అరికట్టవచ్చని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇంకా వారికి సబ్సిడీ ద్వారా యూరియా, విత్తనాలతో పాటు, వ్యవసాయ పనిముట్లను అందించినట్లయితే రైతులకు అనేక లాభాలు కలుగుతాయని అన్నారు. ఇకమీదట రైతులకు అన్ని రకాల పంటలు వేయడానికి వేరుశనగ, వడ్లు, పత్తి, మిర్చి, కందులు, పెసర్లు మొదలగు విత్తనాలను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నుండి పొందవచ్చునని తెలిపారు. ఈ సంఘం కార్యదర్శిగా మధుకర్ రెడ్డి (చెల్పూర్), కోశాధికారిగా ప్రణయ్ (బేతిగల్ ), కార్యవర్గ సభ్యులుగా కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ రైతులకు అందుబాటులో ఉండి వారి అవసరాలను గుర్తించి తగిన సేవ సహకారాలు అందిస్తామని, అలాగే జిల్లాలోని అన్ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర నిర్వాహకులను కలుపుకొని సేవలను కొనసాగిస్తామని తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే..



**సైదాపూర్ మే 29(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్ రెడ్డి రాంరెడ్డి ఇటీవల మరణించగా భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా 2 లక్షల రూపాయలు రాగా ఈ చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య పద్మ, కుటుంబసభ్యుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి,మండల బారాస పార్టీ అధ్యక్షులు సోమరపు రాజయ్య,పాక్స్ అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి,బారాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కయిత రాములు,పోతరాజు సంపత్ పాల్గొన్నారు.

## నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు :




**ఇల్లంతకుంట ,మే 29( వార్త ప్రతినిధి దేవేందర్ )**
ఇల్లందకుంట మండలం లోని రాచపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా (బీసీఐ ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత భూసార పరిక్షా మేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిసిఐ క్షేత్ర సిబ్బంది రావుల రాకేష్, మాట్లాడుతూ మానవులకు రక్త పరిక్షా ఏ విధంగానో అదే విధంగా నేల తల్లికి మట్టి పరిక్షా అంత అవసరం కాబట్టి రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల అరోగ్య స్థితి ఎలా ఉందొ తెలుసుకోవాలి అని అన్నారు. ఇందులో భాగంగా నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని మరియు చెరువు మట్టి పశువుల పెంట వేసుకోవాలని తెలపడం జరిగింది. బుధవారం వచ్చిన ఫలితాలలో ముఖ్యనంగా భాస్వరం అనేది నేలలో మధ్యస్థ స్థాయి కంటే ఎక్కువగా ఉంది కాబట్టి దీని వల్ల రానున్న రోజులలో పోషకాల లోపాలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి రైతులు భాస్వరం సంబంధించిన ఎరువులు అయినా కంప్లెక్స్ ఎరువులను తగ్గించి వాడుకోవాలని తెలపడం జరిగింది. అదే విధంగా నేలలో నిక్షిప్తామై ఉన్న భాస్వరం నిల్వలను మొక్కకు అందుబాటులోకి తీసుకురావడానికి భాస్వరం కరిగించే బాక్తిరియ ( పి ఎస్ బి ) వాడాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్రసహాయకులు కంచం అనిల్, మోహన్, రాజేందర్ గ్రామ రైతులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో TWJF నియోజకవర్గ సమావేశం ...

**–టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కే తిరుపతి రెడ్డి**




**జమ్మికుంట, మే 29( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సొడమల్ల యోహాన్ అధ్యక్షతన జమ్మికుంట లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి యొక్క ముఖ్య డిమాండ్ అయిన హెల్త్ కార్డు, నివేషణ స్థలాలు, రైల్వే పాసులను పునరుద్దించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టు లకు ఇచ్చిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉపయోగ పడటంలేదని అన్నారు.జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉపయోగ పడేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఫోర్త్ స్టేట్ (నాలుగవ స్తంభం) అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సొడమల్ల యోహాన్, ప్రధాన కార్యదర్శి అయిత రాధా కృష్ణ, భూపతి సంతోష్, అరికెళ్ల భానుచందర్, ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్,కోశాధికారి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఖాజా ఖాన్, సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..



**జమ్మికుంట, మే 29( మన వార్త ప్రతినిధి):**
హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జమ్మికుంట లో వేడుకలు వైభవంగా నిర్వహించారు.పట్టణంలోని శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో వివిధ సంస్కృతి కార్యక్రమాలు స్థానిక కౌన్సిలర్ స్థాయిని రమ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.అంజలి డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్యము,శివ కేశవ భక్త మండలచే కోలాటలు, కూన మల్లేష్ గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు.సాయిని రవి, అయితే మహేష్, అయిత శ్రీధర్ ల ఆధ్వర్యంలో స్వాములకు అల్పార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు ఆకుల రాజేందర్, శ్రీపతి నరేష్, పిట్లల రమేష్, పూదరి శివ, ఆకుల మహేందర్, ఆవుల తిరుపతి, కొల్లూరు కుమార్, హేమంత్, సాత్విక్, వీరు, రవీందర్ కౌన్సిలర్ దిద్ది రాము, అయ్యప్ప సేవ సమితి అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, మామిడాల మనోహర్, పింగిలి శ్రీరామ్ రెడ్డి, కైలాస కోటి మహేందర్, స్వాములు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# భగభగ మండుతున్న సూరీడు..




**జమ్మికుంట, మే 29( మన వార్త ప్రతినిధి):** రోజు రోజుకు బాలుడు ఉగ్రరూపం దాల్చుతున్నాడు ఎండ తాపానికి ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. వారం రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నాయి. జమ్మికుంట,వినవంక, తోపాటు వివిధ ప్రాంతాలలో 43 నుండి 46 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 7 గం.ల నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు.మధ్యాహ్నం 12 దాటిందంటే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. బయటకు వెళ్ళాలంటే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 7 దాటినా చల్లబడటంలేదు, అధిక ఉష్ణోగ్రత కారణంగా ఎన్ని ఫ్యాన్లు, ఏసి లు,కూలర్లు వున్నా శరీరం వేడెక్కిపోతుంది. ఇంటో వుండలేక బయటకి వెళ్ళలేక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు జనం. ఎండ తాపానికి చల్లటి పానీయాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిక, చలివేంద్రాల వద్ద చల్లని నీరు తాగుతూ దాహార్తిని తీర్చు కుంటున్నారు. హమాలీలు,కార్మికులు,కర్షకులు,కూలీలు 12 గంటల లోపే పనులు ముగించుకుని ఇంటికి చేరుకుంటున్నారు. గాలిలో తేమ శాతం తగ్గిపోయి ఉక్కపోత పెరుగుతుంది. వడగాలులతో జనాలు అల్లాడుతున్నారు. జులై మొదటి వారం వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది, వడగాలులు వుంటాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.




**వైద్యుల సూచనలు..**తీవ్ర ఎండలు నేపథ్యంలో జనం జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.అవసరమైనంత మేర నీరు త్రాగుతుండాలని,వీలైతే నిమ్మరసం,మజ్జిగ, లస్సీ, పండ్ల రసాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలు ధరించాలని, ఉదయం ఎండ రాకముందు సాయంత్రం ఎండ తగ్గాక బయటకి వెళ్ళాలని,ఆటలమ్మ ఆడిపాడే పిల్లల మీద దాడి చేస్తోంది. అది ఒకరినుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తది, గవద బిళ్ళలు, టీఫాయిడ్,పొంగు,హెపటైటిస్ ఎ కామెర్లు కుడా ఎండాకాలంలో వ్యాపిస్తాయి అని జమ్మికుంట,హుజూరాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్ల వైద్య నిపుణులు అంకం సుధాకర్ సూచించారు. ఎండ తీవ్రంగా వున్న సమయాలలో పిల్లలను బయటికి వెళ్ళనివ్వకుండా ఇంట్లో ఉంచి కథలు చెప్తూ పాటలు పాడిస్తూ, పుస్తకాలు చదివిస్తూ, బొమ్మలు వేయిస్తూ కాలక్షేపం చేయాలి,రోజు రకరకాల ద్రవాలు తగ్గించాలి, రెండేసి గంటలకు ఒకసారి మూత్రం సాఫీగా పోసేలా చూడాలి, రెండు పూటలా స్నానం చేయించాలి,పండ్లు కూరగాయలు ఎక్కువగా తినిపించాలి మసాలాలు తగ్గించాలి. పలుచటి మెత్తటి కాటన్ దుస్తులు తొడిగించాలని సూచించారు.

# నిర్లక్ష్యానికి భారీ మూల్యం...



ఆ ఆసుపత్రి ఢిల్లీ నర్సింగ్ హెూం నమోదు చట్టం కింద నమోదే కాలేదట. దాని యజమాని డాక్టర్ నవీన్‌పై క్రిమినల్ కేసులు సైతం ఉన్నాయి. 2021లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్‌పై ఉన్నారు. ఈ రెండు ఘటనల్లోనూ ప్రమాదాలను నివారించడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడటానికి అవసరమైన కనీస సదుపాయాలే మృగ్యమయ్యాయి. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలు, సహాయక చర్యలు చేపట్టేందుకు శిక్షణ పొందిన సిబ్బంది లేరు. సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా వీటిని నడపడానికి అనుమతించిన పాలకుల, అధికారుల బాధ్యతా రాహిత్యమే ప్రధాన కారణంగా ఉంటోంది. వీటితోపాటు దేశవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలనలో ఆక్సిజన్ అందక 2017లో 63 మంది బాలలు మరణించిన ఘటన చర్చనీయాంశమైంది. సర్కారు నిర్లక్ష్యంతో పిల్లల ప్రాణాలు పోతుండటాన్ని తట్టుకోలేక, సొంత సొమ్ముతో 250 ఆక్సిజన్ సిలిండర్లు సమకూర్చిన డాక్టర్ కఫీల్‌ఖాన్‌ను అభినందించపోగా, వేధించిన సంగతి కూడా గుర్తించాల్సిన అంశం. 2021లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో మంటలు చెలరేగి 10 మంది చిన్నారులు ఆహుతయ్యారు. 2018 నాటి ఫిక్కి–పింకర్టన్ అధ్యయనం ప్రకారం మన దేశంలోని పట్టణ ప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. దేశంలోని అగ్నిమాపక మౌలిక సదుపాయాలను ఆధునీకరించాలని 15వ ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. అయినా అడుగు ముందుకుపడింది లేదు. మరోవైపు రాజకీయ ఒత్తిళ్లు, అధికారుల నిర్లక్ష్యం చిన్నారుల, ప్రజల ఉసురు తీస్తూనే ఉన్నాయి. నిబంధనలు కఠినంగా అమలు జరిగేలా న్యాయవ్యవస్థ కొరడా ఝుళిపించడంతోపాటు ప్రజల అప్రమత్తత కూడా అవసరం.

# ఎప్పుడూ అలసటగా ఉంటున్నారా?



**మన వార్త** ఫుల్ గా తిన్నా, ప్రోటీన్ ఫుడ్ తీసుకున్నా ఎప్పుడు నీరసంగా నిద్ర మొహాల మాదిరి కనిపిస్తుంటారు కొందరు. మరి దీని వెనుక పెద్ద పెద్ద వ్యాధులు ఉన్నాయి అనుకోకండి. నిత్యం మీరు చేసే అలవాట్లు వల్ల ఇవి డిపెండ్ అవుతాయి అంటారు నిపుణులు. చూడటానికి సింపుల్ గా అనిపించవచ్చు. కానీ సమస్య మాత్రం వేరే లెవల్ లో ఉంటుంది. ఈ అలవాట్లను మార్చుకుంటే మీరు ఫుల్ యాక్టివ్ మోడ్ లో ఉంటారు. మరి ఏం మార్చుకోవాలో కూడా తెలుసుకోండి. డీహైడ్రేషన్ అవును.. మీరు విన్నది నిజమే వినడానికి సింపుల్ గా ఉన్నా డీహైడ్రేషన్ సమస్య ఉంటే అలసటగా ఉంటారట. అంటే సమయానికి నీళ్లుతాగకపోతే.. శరీరంలో తగిన స్థాయిలో నీళ్లు లేకపోతే.. నిస్సత్తువగా నీరసంగా అనిపిస్తుందట. దాహంగా ఉన్నప్పుడే తీసుకుందాం లే అనుకుంటే అంతే సంగతులు. ఎప్పటికి అప్పుడు తాగాల్సిందే. అయితే డీహైడ్రేషన్ అప్పటికే మొదలై, మనం డల్ గా అవడం మొదలైన తర్వాత దాహంగా అనిపిస్తుంది అంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ కనెక్టికట్ పరిశోధకులు చెప్తున్నారు. ఇక ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా ఉంటుందట. మరొక మెయిన్ కారణం చెప్పితే నోరు తెరుస్తారు. కానీ మీ ఈ నోరు తెరవడమే కారణం. అవును రాత్రి పడుకున్నప్పుడు నోరు తెరిచి నిద్రపోవడం కూడా సమస్యనే.. కొందరు రాత్రిపూట నోరు తెరుచుకుని నిద్ర పోతారు. ఇది శరీరం డీహైడ్రేషన్‌కి దారి తీస్తుంది అంటున్నారు వైద్య నిపుణులు. అంతేకాదు ఇది మీలో శ్వాస సంబంధిత సమస్యలకు కూడా సంకేతం. ఈ అలవాటు మీకు ఉంటే విశ్రాంతి లేకుండా చేసి.. అలసటను పెంచుతుంది. దీని నివారణ కోసం శ్వాసకు సంబంధించిన ఎక్సర్ సైజులు చేస్తుండాలి. మన శరీరంలో ఐరన్ లోపం ఉంటే.. శరీరం నిస్సత్తువగా ఉంటుందట.మనిషి దిట్టంగా కనిపిస్తూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకున్నా కూడా అలసటగా అనిపిస్తుంటే ఐరన్ లోపం ఉన్నట్టేనట. తగిన ఆహారం తీసుకుంటే.. ఐరన్ లోపం పూరించవచ్చు.

# రాష్ట్రంలో పాఠశాలలు లేని గ్రామాలు 265



అలాగే, మూతపడ్డ స్కూళ్లనూ రీఓపెన్ చేయించేందుకు సర్కారు ప్రణాళికలు రూపొందిస్తోంది.రాష్టంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 24 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. కరీంనగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 చొప్పున, వరంగల్‌లో 16 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 14 పంచాయతీల్లో స్కూళ్లు లేవని, ఇందులో 11 గ్రామపంచాయతీల్లో కొత్త స్కూళు అవసరం లేదని అధికారులు గుర్తించారు. వరంగల్ జిల్లాలో 24 జీపీల్లో స్కూళ్లు అందుబాటులో లేకపోగా, ఇందులో 12 గ్రామపంచాయతీల్లో అసలు కొత్త స్కూళ్లే అవసరం లేదని వెల్లడించారు.హైదరాబాద్, గద్వాల, మేడ్చల్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు మినహా ప్రతి జిల్లాలోనూ ఒకటి ఆపై స్కూళ్లు మూతపడ్డాయి. గ్రామాల్లో కొత్త స్కూళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జూన్‌లో జరిగే బడిబాటలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పిల్లలను గుర్తించి, వారికి స్కూళ్లలో అడ్మిషన్లు ఇప్పించాలని భావిస్తున్నారు. అందుబాటులో ఉన్న టీచర్లనే కొత్త స్కూళ్లలో సర్దుబాటు చేయాలని యోచిస్తున్నారు.విద్యా శాఖపై సీఎం నిర్వహించిన సమీక్షలో భాగంగా గ్రామంలో పాఠశాల ఉండాలనే నిర్ణయంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పుడు వివరాలు సేకరిస్తున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎక్కడ పాఠశాల అవసరం? పిల్లల ఎన్ రోల్ తక్కువగా ఉండి.. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి ఆ గ్రామానికి దగ్గరగా ఉంటే సదరు పాఠశాలలో ఆ ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేసేలాగా కసరత్తు చేస్తున్నాం. ప్రస్తుతం 1748 పాఠశాలల్లో జీరో ఎన్ రోల్ వుంది.

# మెరిసే చర్మం మీ సొంతం కావాలంటే



**మన వార్త** వేసవి, చలికాలం వచ్చిందంటే చాలు స్కిన్ డిఫరెంట్ గా అవుతుంటుంది. పగుళ్లు కూడా ఏర్పడతాయి. కొందరిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. అటువంటి చర్మంపై మీరు ఎంత మాయిశ్చరైజర్‌ను అప్లై చేసినా ఫలితం మాత్రం శూన్యమే ఉంటుంది. మీరు శతకోటి ప్రయత్నాలు చేసినా సరే సమస్య పెరుగుతుంది కానీ తగ్గదు. ఇక ఖరీదైన క్రీములు వాడినా డబ్బులు వృదా అవుతుంటాయి. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని రక్షించుకోవడం ఎలా ఎలా అటూ వివిధ రకాల ఆలోచిస్తుంటారు కానీ పచ్చి పాల గురించి ఆలోచించారా? ఎక్కువ టెన్షన్ తీసుకోకుండా జస్ట్ పాలతో కొన్ని సింపుల్ టిప్స్ యూజ్ చేయండి. దీనికోసం పాలలో ముంచిన మెత్తని కాటన్ ప్యాడ్ తీసుకోవాలి. పచ్చి పాలను క్లెన్సర్‌గా మార్చుకోవడానికి దానికి కొంచెం కాఫీ పౌడర్, సముద్రపు ఉప్పును కలపండి. ఈ పేస్ట్‌ను రెండు చేతులకు రాసుకొని మొహం మీద వృత్తాకారంలో కాసేపు స్మూత్‌గా మర్దన చేస్తే సరిపోతుంది. ఎక్కువ ఒత్తడి పెట్టకుఢా, తేలికగా రబ్ చేసుకోండి. కాసేపటి తర్వాత గోరు వెచ్చని నీటితో మొహాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం మీకే అర్థం అవుతుంది. గ్లిజరిన్, నిమ్మకాయ మిశ్రమాన్ని తయారు చేసి ఒక సీసాలో భద్రపరుచుకోండి. దీన్ని రోజు రాత్రి పడుకునే ముందు ముఖానికి, శరీరానికి పట్టించి ఉదయం గోరువెచ్చని నీటితో కడిగేసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కొబ్బరి నూనె చాలా పని చేస్తుంది. వాస్తవానికి, కొబ్బరి నూనె(%జశీషశీఅబ్ రాఱశ్రీ%) ఆరోగ్యకరమైన కొవ్వు, తేమ లక్షణాలతో మిళితం అయి ఉంటుంది.అంతేకాదు ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ కూడా ఈ కొబ్బరి నూనె. ఇది చర్మాన్ని లోపలి నుంచి ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతురీ.. పొడి చర్మం సమస్యను తగ్గించడంలో సహాయం చేస్తుంది.


# రామవరం లోసీనియర్ కాంగ్రెస్ నాయకుడు అరుణ్ ఖాన్ మృతి...

**–పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం, మే 29 (మన వార్త ప్రతినిధి రమేష్)** రామవరం పంజాబ్ గడ్డ లోని లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుణ్ ఖాన్ మరణవర్త తెలుసుకొని రామవరం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి వారి ఇంటికి వెళ్లి వారిని పరమర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారికి తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి చివరి శ్వాస వరుకు పార్టీ కి సవాలందించిన అరుణ్ ఖాన్ మరణించడం చాలా బాధాకరం అని భవిష్యత్తు లో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటాందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ కే హుస్సేన్, ఎస్ కేజానీపాషా,సత్యరాజు, గోరె బాబురావు, గడ్డం రాంచందర్, హరిసింగ్,జెట్టి మోహన్, జంపాల సారంగపని, భూక్యా నాగరాజు, బోలసింగ్, కుక్కల శివ, ఎండీ అబ్బస్, నజీర్, లాల్ మహుమద్, ఉర్సు వెంకన్న, గణేష్, మల్లరపు కొమరయ్య, కుమార్, శ్రీనివాస్ నాయక్,మూడు మోహన్,పాషా తదితరుల పాల్గొన్నారు.

# బుజ్జి థీమ్ మ్యూజిక్ హిట్



**మన వార్త** ప్రభాస్ నటించిన సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీ కల్కి. ఈ సినిమా నుంచి కొన్ని రోజుల కిందట బుజ్జిని ఆవిష్కరించారు.బుజ్జి అంటే సినిమాలో కారు పేరు. కల్కిలో ప్రభాస్ యాక్షన్ కు పార్టనర్ ఇదే. భైరవగా ప్రభాస్ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి బుజ్జి సహాయపడుతుంది. ఈ పాత్రకు కీర్తిసురేష్ డబ్బింగ్ చెప్పిన సంగతి తెలిసిందే. బుజ్జి పేరిట కారు రిలీజ్ చేసినప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కారును ప్రభాస్ తో పాటు, రియల్ లైఫ్ లో నాగచైతన్య, ఎఫ్-1 రేసర్ నరైన్ కార్తికేయన్ నడిపి, ప్రత్యేకంగా మెచ్చుకున్నారు.ఈ సందర్భంగా బుజ్జికి సంబంధించి ఇంకో ఎలిమెంట్ కూడా వైరల్ అయింది. బుజ్జి వీడియోలో నేపథ్య సంగీతం సోషల్ మీడియాలో సూపర్ హిట్టయింది. సంతోష్ నారాయణన్ స్వరపరిచిన ఈ ట్యూన్, అందర్నీ అలరిస్తోంది.దీంతో బుజ్జి థీమ్ సాంగ్ ను సెపరేట్ గా విడుదల చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ థీమ్ మ్యూజిక్ వైరల్ అవుతోంది. చాలామంది దీన్ని తమ రింగ్ టోన్ గా పెట్టుకుంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ బ్యానర్ పై తెరకెక్కుతోంది కల్కి సినిమా. తాజాగా సినిమా షూటింగ్ పూర్తయింది. వచ్చేనెల 27న విడుదల కానుంది కల్కి.

# మహారాగ్ని మూవీ టీజర్ విడుదల



కాజోల్, ప్రభుదేవా లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మహారాగ్ని'. తెలుగు దర్శకుడు చరణ్ తేజ్ ఉప్పలపాటి డైరెక్ట్ చేస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌తో సంయుక్త మీనన్ బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.నసీరుద్దీన్ షా, జిషు సేన్ గుప్తా, ఆదిత్య సీల్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. ప్రభుదేవా బ్యాట్‌తో ఎయిర్‌పోర్ట్‌లో ఓ వ్యక్తిని వెంటాడడంతో టీజర్ ప్రారంభమైంది. ఇంటెన్స్ లుక్‌లో సంయుక్త మీనన్ కనిపించింది. అలాగే నసీరుద్దీన్ షా క్యారెక్టర్‌ను పరిచయం చేశారు. రెడ్ సూట్‌లో స్టైలిష్ గెటప్‌లో కాజోల్ ఎంట్రీ, జాతరలో ఆమె చేసిన ఫైట్ సీన్ 'పవర్‌ను అడిగి తీసుకోవడం కాదు.. పోరాడి పొందాలి' అనే డైలాగ్ హైలైట్‌గా నిలిచాయి. మొత్తానికి యాక్షన్ ప్యాక్డ్ విజువల్స్‌తో కట్ చేసిన టీజర్ ఇంప్రెస్ చేసింది. 'క్వీన్ ఆఫ్ క్వీన్స్' అనేది ఈ మూవీ ట్యాగ్‌లైన్. వెంకట అనిష్ దొరిగిల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నాడు. నవీన్ నూలి ఎడిటర్. త్వరలోనే మరో అప్‌డేట్ ఇస్తామని చెప్పారు మేకర్స్.

# ఐపీఎల్ ఫైనల్‌లో అదరగొట్టిన స్టార్క్..?




**మన వార్త** మొన్నటి వరకు భారత క్రికెట్ ప్రేక్షకులు అందరినీ అలరించిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఇటీవల ముగిసింది. ఫైనల్ మ్యాచ్లో భాగంగా కోల్కతా నైట్ రైడర్స్ సన్రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో చివరికి కోల్కతా జట్టు విజయం సాధించింది. అయితే 2024 ఐపీఎల్ సీజన్ ప్రారంభమైన నాటి నుంచి కూడా ఒక ఆటగాడు తరచూ వార్తలలో నిలుస్తూనే ఉన్నాడు. అతనే ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ మిచెల్ స్టార్క్. ఎందుకంటే ఐపీఎల్ వేలంలో అతను టోర్నీ చరిత్రలోనే అత్యధికత ధర పలికాడు. 24.75 కోట్ల రూపాయలు పెట్టి కోల్కతా జట్టు అతన్ని జట్టులో చేర్చుకుంది. అయితే ఇలా భారీ ధర పెట్టిన ఆటగాడు ప్రదర్శన ఎలా ఉంటుంది అని అందరూ ఎదురు చూశారు. అయితే ఐపీఎల్ ప్రారంభంలో ఎక్కడ అంచనాలను అందుకోలేకపోయాడు. చెత్త ప్రదర్శన చేస్తూ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఇలాంటి ఆటగాడికా 24.75 కోట్ల రూపాయలు పెట్టింది అంటూ కోల్కతా యాజమాన్యంపై కూడా విమర్శలు వచ్చాయి. అయితే కీలకమైన నాకౌట్ మ్యాచ్ లలో మాత్రం అతను అత్యుత్తమ ప్రదర్శన చేసి జట్టును విజయ తీరాల వైపుకు నడిపించాడు అని చెప్పాలి. ఇలా తరచూ తన ఆట తీరుతో వార్తల్లో హాట్ టాపిక్ గా మారిపోతూనే ఉన్నాడు. అయితే ఇక ఇప్పుడు మరోసారి రిటైర్మెంట్ వార్తలతో హాట్ టాపిక్ గా మారిపోయాడు. ఆస్ట్రేలియా బౌలర్ స్టార్క్ వన్డే క్రికెట్ నుంచి రిటైర్ కాబోతున్నాడా అంటే ఇటీవల చేసిన కామెంట్స్ దీనికి ఊతమిచ్చేలాగే కనిపిస్తున్నాయి. కచ్చితంగా నా కెరియర్ ముగింపుకు చాలా దగ్గరగా ఉన్నాను. కాబట్టి ఓ ఫార్మాట్ నుంచి తప్పుకోక తప్పదు. వచ్చే వన్డే వరల్డ్ కప్ చాలా దూరంలో ఉంది. ఇక ఆ ఫార్మాట్ గురించి ఇక ఆలోచించాలి. అలా అయితేనే నేను ఫ్రాంచైజీ క్రికెట్ కి దగ్గరగా ఉంటాను అంటూ చెప్పుకొచ్చాడు స్టార్క్.

# టి20 ప్రపంచకప్‌లో టీమిండియా ఫేవరెట్


**మన వార్త** టీమిండియా ప్రస్తుతం దుర్భేధ్యఫామ్‌లో ఉందని, ఈసారి టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడం ఖాయమని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ అభిప్రాయపడ్డాడు. ఈ మెగా టోర్నీలో పాల్గొనే అన్ని జట్లలోకెల్లా టీమిండియానే బలంగా ఉందని, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్‌ను తక్కువగా అంచనా వేస్తే ఓటమి తప్పదని ప్రత్యర్థి జట్లను మోర్గాన్ హెచ్చరించాడు. "ఇప్పుడున్న అన్ని టీముల్లోనూ గాయాల బెడద ఉందని, కానీ, భారత జట్టు లోతైన బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలతో ఆధిపత్యం ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న జట్లను పోల్చి చెబుతున్నా. ఈ టోర్నీలో నా ఫేవరెట్ జట్టు భారత్. పేపర్ మీద నాణ్యమైన క్రికెటర్ల పేర్లను చూస్తున్నాం. మైదానంలోనూ అనుకున్న విధంగా ప్రణాళికలను అమలు చేస్తే వారిని అడ్డుకోవడం చాలా కష్టం. ఎవరినైనా ఓడించగల సత్తా ఉంది. 2007లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా మళ్లీ విజేత కాలేకపోయింది. ఇది కూడా ఆ జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతుంది. ఈసారి మరింత దూకుడు ప్రదర్శిస్తుందని చెప్పగలను" అని మోర్గాన్ వెల్లడించాడు. జూన్ 2 నుంచి అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా టి20 ప్రపంచ కప్ సంగ్రామం మొదలు కానుంది. ఈసారి 20జట్లు కప్ కోసం తలపడనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. టీమిండియా గ్రూప్-ఏలో ఉండగా.. ఇదే గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో జూన్ 5వ తారీఖున ఆడనుంది. ఆ తర్వాత 9న దాయాది పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే తలపడనుంది. అనంతరం 12న అమెరికాతో (న్యూయార్క్), 15న కెనడాతో (ఫ్లోరిడా) తన తర్వాతి మ్యాచులు ఆడనుంది.

# జగపతిబాబు షాకింగ్ కామెంట్స్..!



**మన వార్త** ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోగా భారీ పాపులారిటి దక్కించుకున్న జగపతిబాబు తర్వాత ఇండస్ట్రీకి కొంతకాలం దూరమైన సంగతి తెలిసిందే. అయితే సెకండ్ ఇన్నింగ్స్ లోను ఫుల్ బిజీ బిజీ గా లైఫ్ లీడ్ చేస్తున్నాడు జగపతిబాబు.విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఛాన్సులు అందుకుంటూ దూసుకుపోతున్న ఈయన.. తాజాగా కొన్ని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తను మోసపోయానని.. రియల్ ఎస్టేట్ రంగాల్లో జరుగుతున్న మోసాల పై జాగ్రత్తగా ఉండాలంటూ ఆయన వివరించాడు. దానికి నేను బాధితుడినయాను అని వాపోయిన జగపతిబాబు.. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ ను షేర్ చేసుకున్నాడు. ఇక రియల్ ఎస్టేట్ రంగంలో మోసాలు జరుగుతున్నట్టు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసింది. ఇక జగపతి బాబు మాట్లాడుతూ ఇటీవల ఓ రియల్ ఎస్టేట్ యాడ్లో నేను యాక్ట్ చేశా.. అయితే నన్ను వాళ్ళు మోసం చేశారు. వాళ్ళు ఎవరు.. అసలు ఏం జరిగింది.. అనే వివరాలు త్వరలోనే చెప్తా. భూమి కొనే ముందు కాస్త రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ రూల్స్ తెలుసుకోండి అంటూ జగపతిబాబు వివరించాడు. ఇక ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న జగపతిబాబు పాన్ ఇండియన్ మూవీ పుష్ప2, మిస్టర్ బచ్చన్ సినిమాల్లో కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇక జగపతిబాబు కామెంట్స్ వైరల్ గా మారడంతో.. స్టార్ స్టేటస్ ఉన్న జగపతిబాబు లాంటి వారే రియల్ ఎస్టేట్ ఊబిలో మోసపోయారంటే.. సాధారణ ప్రజలకు ఎంత నష్టం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు అంటూ.. వీటిపై తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుందంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# జయహో రామానుజ



**మన వార్త** జయహో రామానుజనిర్మాత సాయి వెంకట్ నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్‌లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జూలై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. శ్రీ కృష్ణమాచార్యులు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, దర్శకుడు రేలంగి నరసింహారావు, బీసీ కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్, టీడీపీ నాయకురాలు జ్యోత్స్న, నిర్మాత శోభారాణి, పొలిటికల్ లీడర్ వేణుగోపాలాచారి, నిర్మాత, నటుడు గురురాజ్ తదితరులు ఈ చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. దర్శకుడు, హీరో డా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, 'మహిళల్ని గౌరవించాలని, కుల మతాలకు అతీతంగా ఐకమత్యంతో మానవాళి ఉండాలని సందేశాన్ని ఇచ్చిన గొప్ప గురువు భగవత్ శ్రీ రామానుజాచార్యుల వారు. ఆయన గొప్పదనం ఈ తరం వారికి తెలియాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందించాను' అని అన్నారు. 'భారీ స్థాయిలో అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాలనేది నాన్న కల. ఆ కలను సాకారం చేయడంలో భాగస్వామి అయినందుకు గర్వంగా ఉంది. జూన్ 12న ఆరు భాషల్లో ఈచిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ సినిమా తప్పకుండా అందర్నీ అలరించడమే కాకుండా ఆలోచింపజేసేలా ఉంటుందని భావిస్తున్నాం' అని నిర్మాత ప్రవల్లిక చెప్పారు.

# అభినవ లక్ష్మీదేవి పాత్రలో..?



**మన వార్త** ప్రభాస్ పాన్ ఇండియా చిత్రం 'కల్కి 2898' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 27న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సినిమాకు సంబంధించిన సరికొత్త అప్‌డేట్స్ అభిమానుల్లో జోష్‌ని నింపుతున్నాయి. కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన బుజ్జి వాహనం సోషల్‌మీడియాలో ట్రెండింగ్‌గా మారింది.ఈ చిత్రంలో ప్రభాస్ భైరవగా, అమితాబ్ బచ్చన్ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు. అయితే కథానాయిక దీపికా పడుకోన్ పాత్ర తాలూకు ఏ విషయాన్ని ఇప్పటివరకు చిత్ర బృందం పంచుకోలేదు. దాంతో ఆమె క్యారెక్టర్ గురించి అభిమానుల్లో క్యూరియాసిటీ ఎక్కువవుతున్నది. ఈ నేపథ్యంలో దీపికా పడుకోన్ పాత్ర గురించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ బయటికొచ్చింది. ఈ సినిమాలో ఆమె పునర్జన్మ పొందిన లక్ష్మీదేవి పాత్రలో కనిపించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆమె పేరు పద్మ అని చెబుతున్నారు. విష్ణుమూర్తి పదో అవతారమైన 'కల్కి' అంశం ప్రధానంగా సోషియో ఫాంటసీ సైంటిఫిక్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో దీపికా పడుకోన్ పాత్రపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.

# టీమిండియా కోచ్ అతడే.. త్వరలో అధికారిక ప్రకటన



మన వార్త టి20 వరల్డ్ కప్ తర్వాత టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవి కాలం పూర్తవుతుంది.. ఇప్పటికే హెడ్ కోచ్ నియామకానికి సంబంధించి బీసీసీఐ ప్రకటన చేసింది. ఈ ప్రకారం త్వరలో భారత జట్టుకు కొత్త వస్తాడు. ఇందుకోసం దరఖాస్తులను బీసీసీఐ స్వీకరించింది. సోషల్ మీడియాలో, మీడియాలో పలువురి పేర్లు ఇప్పటికే చక్కర్లు కొట్టాయి. కొంతమంది తో బిసిసిఐ సెక్రటరీ జై షా సంప్రదింపులు కూడా జరిపారని వార్తలు వినిపించాయి. అయితే అవన్నీ నిరాధారమని బీసీసీఐ కొట్టి పారేసింది. ఇటీవల ఐపీఎల్ ఫైనల్ లో కోల్ కతా జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడోసారి ట్రోఫీని అందుకుంది.ఆ సందర్భంలో కోల్ కతా జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్ తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అయితే ఈ చర్చలను క్యాజువల్ కోణంలోనే చాలామంది చూశారు.. అయితే వాటి వెనుక అసలు కథ వేరే ఉందని ఇప్పుడు తెలుస్తోంది. ఎందుకంటే కోల్ కతా జట్టును, అంతకుముందు లక్నో జట్టును రెండుసార్లు గౌతమ్ గంభీర్ విజయ పథంలో నడిపాడు. దురదృష్టవశాత్తు లక్నో జట్టు గత రెండు సీజన్లో ప్లే ఆఫ్ వద్దే తన కథను ముగించింది. కోల్ కతా జట్టు మాత్రం అంతకుమించి అనేలాగా ఈ సీజన్లో ఆడింది. ఏకంగా కప్ దక్కించుకుంది. కోల్ కతా జట్టును సమూలంగా మార్చిన ఘనత గౌతమ్ గంభీర్ కే దక్కుతుంది. అతని నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బీసీసీఐ సెక్రటరీ జై షా టీమిండియా కోచ్ పదవి ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తు చేసుకునేందుకు సోమవారంతో గడువు ముగిసింది. అయితే ఈ పదవి కోసం గంభీర్ దరఖాస్తు చేశాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ప్రముఖ స్పోర్ట్స్ వెబ్ సైట్ క్రిక్ బజ్ నివేదిక ప్రకారం.. గౌతమ్ గంభీర్ టీమిండియా కోచ్ గా వెళ్తాడని తెలుస్తోంది. ఇక ఇదే విషయాన్ని ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ యజమాని కూడా స్పష్టం చేసినట్టు సమాచారం. కోచ్ పదవికి సంబంధించి గౌతమ్ గంభీర్ కు జై షా ఒక స్పష్టత ఇచ్చినట్టు తెలుస్తోంది.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలు పడుతుందని అందరూ భావిస్తున్నారు. టీమిండియా కోచ్ గా గౌతమ్ గంభీర్ వెళ్తాడని..కోల్ కతా జట్టు ఓనర్ షారుక్ ఖాన్ కు కూడా తెలుసని ప్రచారం జరుగుతోంది. ఇదే విషయాన్ని ప్రముఖ స్పోర్ట్స్ వెబ్ సైట్ క్రిక్ బజ్ వెల్లడించింది. " మొత్తానికైతే ఏదో జరుగుతోంది.. షారుక్ ఖాన్ సానుకూల సంకేతాలు ఇచ్చారు. జై షా కూడా దాదాపుగా మంతనాలు పూర్తి చేశారు. త్వరలో ఏదైనా జరగొచ్చు. అందుకు సిద్ధంగా ఉండండి" అంటూ క్రిక్ బజ్ తన కథనంలో పేర్కొంది.